**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.24.12.2021.**

# <u>శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం నందు భవానీ దీక్షల విరమణ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు</u>

విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం నందు **ది.25.12.2021వ తేదీ నుండి ది.29.12.2021వ తేదీ వరకు 5 రోజుల పాటు** భవానీ దీక్షల మాల విరమణ కార్యక్రమము జరుగుతున్నది. భవానీ దీక్షల మాల విరమణలను పురస్కరించుకుని విజయవాడ నగరం నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, భవానీలు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భవానీలు, భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ నగర పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగింది.

ముఖ్యంగా కోవిడ్ సందర్భంగా ప్రతి ఒక్కరూ కోవిడ్ నియమాలను తప్పని సరిగా పాటిస్తూ విధిగా మాస్క్‌లు ధరించి, సామాజిక దూరం పాటించే విధంగా అన్ని రకాల పటిష్టమైన చర్యలను తీసుకుని ఏర్పాట్లను చేయడం జరిగింది. దర్శనానికి వచ్చే వారికి తెల్లవారుఝామున 3.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు భవానీలు మరియు భక్తులు దర్శనానికి వీలుగా అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. దర్శనానికి వచ్చే భవానీలు మరియు భక్తులు కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుండి క్యూ లైన్లు ప్రారంభమై ఘాట్‌రోడ్డు మీదుగా ప్రతి ఒక్కరూ భౌతిక దూరం పాటిస్తూ, మాస్క్‌లు ధరించి క్యూలైన్‌ల గుండా దర్శనానికి వెళ్ళాలని, దర్శనం అనంతరం కొండ దిగువ భాగాన మహామండపం వద్ద ఇరుముడి మరియు హోమగుండాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున భక్తులు కోవిడ్‌ను దృష్టిలో ఉంచుకుని పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**<u>పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు:</u>**

భవానీ దీక్ష విరమణను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ది.24.12.2021వ తేదీన సాయుధ రిజర్వ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బందోబస్తు సమావేశంలో భవానీ భక్తుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శాఖాపరంగా పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ బాబురావు గారు బందోబస్తుకు విచ్చేసిన సిబ్బంది మరియు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుదూర ప్రాంతాల నుండి దీక్షపూని భక్తితో వచ్చే భవానీల పట్ల మర్యాదగా నడుచుకుని వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, అవసరమైన సహాయ సహకారం అందించాలన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, విధులు నిర్వహించి వారికి సహకరించాలని తెలియజేశారు. భవానీ దీక్షల సందర్భంగా వచ్చే భవానీలకు ఎటువంటి ట్రాఫిక్ అవాంతరాలు కలుగకుండా, ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా, సమర్ధవంతంగా పోలీస్ అధికారు మరియు సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు.

భవానీ దీక్షల విరమణ బందోబస్తు డ్యూటీలను రెండు షిఫ్టులలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, కోవిడ్ సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది తప్పకుండా ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్‌లు ధరిస్తూ కోవిడ్ నియమాలు పాటించాలని, బయట నుండి వచ్చే సిబ్బందికి కోవిడ్ దృష్ట్యా వారికి అనువుగా వసతి ఏర్పాటు చేయడం జరిగిందని, బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బందికి ఏవైన సమస్యలు ఉంటే వెంటనే పర్యవేక్షణాధికారులకు తెలియజేయాలన్నారు.

ముఖ్యంగా అమ్మవారి ఆలయం వద్ద, కొండ దిగువన, క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, అర్జున వీధి ప్రదేశాలు, రైల్వేస్టేషన్, పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు జేబు దొంగతనాలు, గొలుసు దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక క్రైమ్ బృందాలను ఏర్పాటు చేయడమైనది.

ఈ సంవత్సరం భవానీ దీక్షల విరమణ బందోబస్తును **<u>25</u>** సెక్టార్లుగా విభజించి వివిధ జిల్లాల నుండి మరియు విజయవాడ పోలీస్ కమీషనరేట్ నుండి మొత్తం-**<u>2500</u>** మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని వినియోగించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో వెస్ట్ ఏ.సి.పి. డా॥ హనుమంతరావు గారు మరియు ఇతర ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

--x--